ప్రజాశక్తి

శుక్రవారం 24 అక్టోబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

వీడని వాన

వర్షాల కారణంగా నీటమునిగిన పొలాలు

- పొంగుతున్న వాగులు, వంకలపై డ్రోన్లతో నిఘా
- వర్షాలపై అధికార యంత్రాంగంతో మంత్రి స్వామి సమీక్ష
- 2,303 హెక్టార్లలో ప్రాథమికంగా పంటనష్టం గుర్తింపు
- చదలవాడ రామన్నచెరువుకు గండి..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల జిల్లా

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో గురువారం నాడూ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. అప్పుడప్పుడూ తెరిపిచ్చినా వర్షం మాత్రం వీడలేదు. లోతట్టు కాలనీల్లోకి నీరు చేరింది. చదలవాడ రామన్నచెరువుకు గండి పడింది. బాపట్ల జిల్లాలో ఇంకొల్లు, పర్చూరు, మార్టూరు, కారంచేడుమండలాల పరిధిలోని వాగులు పొంగడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పైరు కొంత మేర నేలవాలింది. ప్రస్తుతం పొట్ట దశలో, కొంత కంకి దశలో ఉన్న వరి దిగుబడికి ఈ వర్షాల కారణంగా నష్టం వాటిల్లుతుందనే ఆందోళనలో రైతులు ఉన్నారు. లోతట్టు భూముల్లో సాగు చేసిన వేరుశనగ, మినుము, శనగ పొలాలు నీట మునిగాయి.

రామన్నచెరువుకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు

వర్షాల కారణంగా ఒంగోలు పట్టణ శివార్లలోని కాలనీల్లో నీరు చేరింది. కర్నూలు రోడ్డులోనే నీరు చెరువును తలపిస్తోంది. కాసేపు భారీ వర్షం కురిసిందంటే రోడ్లన్నీ ఇదే పరిస్థితి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక నీళ్లు రోడ్లపైకి చేరుతున్నాయి. ఇక వర్షాలకు వాగులు, వంకలు పొంగుతున్నాయి. అటు పోలీసు శాఖ కూడా వర్షాలకు అప్రమత్తమైంది. డ్రోన్‌లతో నిఘా పెట్టారు. జిల్లాలో 18 చోట్ల వాగులు, వంకలు పొంగుతున్నట్లు గుర్తించారు. అక్కడ 24 గంటలూ పోలీసుల నిఘా పెట్టారు. రాకపోకలను నిలిపేశారు. పశ్చిమ ప్రాంతంలోనూ భారీగానే వర్షాలు కురుస్తున్నాయి. నల్లమలలో కురిసిన వర్షాలకు ఆ ప్రాంతాల్లో వాగులు పెద్దఎత్తున పొంగుతున్నాయి. వర్షాలకు ప్రాథమికంగా 2,303.46 హెక్టార్లలో పంటలకు నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అంచనా వేసింది. పత్తి 915 హెక్టార్లు, మొక్కజొన్న 24 హెక్టార్లు, సజ్జ 1358 హెక్టార్లలో దెబ్బతిన్నట్లు గుర్తించారు.

ఇక మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ప్రకాశంభవన్‌లో కలెక్టర్ రాజాబాబు, జేసీ గోపాలకృష్ణలతో కలిసి జిల్లా యంత్రాంగంతో సమీక్ష చేశారు. మండల అధికారులతో వీడియోకాన్ఫరెన్సులోనూ మాట్లాడారు. భారీ వర్షాలకు ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరిస్థితిపై సమీక్ష చేశారు. వర్షాల కారణంగా పాఠశాలలకు సెలవు ప్రకటించారు. సముద్రంలో వేటనూ నిషేధించారు. ఎవరూ చేపలు పట్టుకోవడానికి సముద్రంలోకి వెళ్లొద్దని మత్స్యకారులకు పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఇక వర్షపాతం పరిశీలిస్తే.. పశ్చిమ ప్రాంతంలోనే అత్యధికంగా కురిసినట్లు ▶ 2లో

చీరాలలో చర్చి వద్ద చెరువును తలపిస్తున్న దృశ్యం

కొత్తపేట పంచాయతీ ఎన్నికలపై

హైకోర్టులో రిట్ పిటిషన్

తాడేపల్లి చేరుకున్న పంచాయతీ అధికారులు

కొత్తపేట పంచాయతీ కార్యాలయం

ప్రజాశక్తి-చీరాల

కొత్తపేట మేజర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణ మరోసారి చర్చనీయాంశమైంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 23 నుండి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో గురువారం హైకోర్టులో తెల్లప్రోలు నాగేశ్వరరావు రిట్ పిటిషన్ దాఖలు చేయగా ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించినట్లు సమాచారం. నవంబర్ 3న ఎన్నికలు జరగాల్సి ఉన్న నేపథ్యంలో ఈ పరిణామం చర్చనీయాంశమైంది. వివి నగర్, ఐఎల్‌టిడి కాలనీ ఓటర్ల జాబితాలో సాంకేతిక లోపాలు, అనధికార చేర్పులు ఉన్నాయన్న పలు కారణాలతో పిటిషనర్ అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

గతంలో కోర్టు ఆదేశాలతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన కొత్తపేట పంచాయతీకి ఇటీవల గ్రీన్ సిగ్నల్ లభించడంతో ఎన్నికల పనులు వేగంగా కొనసాగుతున్నాయి. తాజాగా రిట్ పిటిషన్ దాఖలుతో మరోసారి అనిశ్చితి నెలకొంది. హైకోర్టు అడిగిన సంబంధిత వివరాలను సమర్పించేందుకు పంచాయతీ అధికారులు తాడేపల్లి చేరుకున్నట్లు సమాచారం. ఇప్పుడు రిట్ పిటిషన్ విచారణ ఫలితంపై ఆధారపడి ఎన్నికలు జరుగుతాయా, లేదా అన్న సందేహం అభ్యర్థులు, అధికారులు మధ్య నెలకొంది.

తొలి రోజు నామినేషన్లు నిల్

కొత్తపేట మేజర్ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ కార్యాలయం పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను టూటౌన్ సీఐ నాగభూషణం పర్యవేక్షించారు. అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించేందుకు పంచాయతీ కార్యాలయంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్బారావు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.నారాయణ ఆధ్వర్యంలో గురువారం నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. తొలి రోజు నామినేషన్ల ప్రక్రియలో ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదని జిల్లా సహాయక ఎన్నికల అధికారి మెడబలిమి రాజేష్ తెలిపారు.

రోడ్డుపై వరినాట్లు వేసి.. నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, ప్రజలు

సిపిఎం ఆధ్వర్యంలో

రోడ్డుపై వరి నాట్లతో నిరసన

ప్రజాశక్తి-పామూరు

పామూరు పట్టణంలోని సీఎస్‌పురం రోడ్డులో గుంతలు ఏర్పడి నిత్యం బురద ఉండటంతో గురువారం సిపిఎం ఆధ్వర్యంలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ తారురోడ్డు వేసి వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా చూడాలన్నారు. ఈ రోడ్డుపై బైక్ మీద నుంచి పడి అనేకమంది గాయాల పాలయ్యారని పేర్కొన్నారు. ఆర్అండ్‌బి అధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకొని గుంతలను పూడ్చి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో నాయకులు సయ్యద్ షమీ, రమీజా, కె.మాల్యాద్రి, షేక్ ఖాదర్ భాషా, గౌస్ బాషా, కె.శంకర్, యాట వీరనారాయణ, షేక్ మహాపీరా, సిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో

నిందితుడికి జీవిత ఖైదు

▶ 5లో

నియామక పత్రం అందుకుంటున్న షేక్ బాబు

టిడిపి మండల అధ్యక్షుడిగా షేక్ మాబు

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల : టిడిపి పెద్దదోర్నాల మండల మండల అధ్యక్షుడిగా షేక్ మాబు నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరు ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా మాబు నియామక పత్రం అందుకున్నారు. తన నియామకానికి కృషి చేసిన టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఏరిక్షన్ బాబు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీకి ఈ సందర్భంగా మాబు కృతజ్ఞతలు తెలిపారు.

రహదారిపై నాట్లు వేస్తున్న మహిళలు

రహదారిపై నాట్లు వేసి నిరసన

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో రహదారులు దుర్భరంగా మారాయి. వర్షాల సమయంలో నడవడం కూడా కష్టంగా ఉంది. రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు పలుమార్లు అధికారులను, పాలకులను కోరినా పెడచెవిన పెడుతున్నారు. తాజాగా కురుస్తున్న వర్షాలతో రహదారులన్నీ బురదయమంగా మారాయి. అడుగు తీసి అడుగు పెట్టలేని విధంగా రహదారులు తయారయ్యాయి. పాలకులకు, అధికారులకు కనువిప్పు కలగాలని ఆ కాలనీకి చెందిన పలువురు మహిళలు గురువారం రహదారులపై నాట్లు వేసి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం కొత్తకోట గ్రామ సచివాలయ పరిధిలోని రైతులు గురువారం యూరియా పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కొత్తకోట, తాళ్లపల్లి గ్రామాలకు చెందిన 200 మంది రైతులకు 540 బస్తాలు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉండి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి జి.అచ్చయ్య, వ్యవసాయ సహాయకులు మస్తానువలి, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

నాక్లయింటు అయిన తన్నీరు నరసింహం తండ్రి చెంచయ్య, వయస్సు: 69సం.రాలు, డోరు నెం.4-59సి, నేతివారిపాలెం, ఇలవర, కొండేపి మండలం, ప్రకాశం జిల్లా, అనువారు నాకు ఇచ్చిన సంజాయిషి మేరకు యావన్మందిప్రజానికానికి తెలియ చేయునది ఏమనగా.

నా క్లయింటు 1) వలేపు పెద్దకోటయ్య గారి కుమారుడు సుబ్బారావు మరియు 2) తన్నీరు సుబ్బారావు కుమారుడు శ్రీమన్నారాయణ గార్ల వద్ద జాయింటుగా రిజిష్టరు పొందిన ఆస్తికి చెందిన లింకు డాక్యుమెంటు అనగా చీమకుర్తి సబ్. రిజిస్టరు ఆఫీసనందు రిజిస్టరు కాబడిన ఒరిజినల్ డాక్యు మెంటు నెం.560/2011రు, తేది.17- ఫిబ్రవరి - 2011 అనగా మందలపు రామసుబ్బయ గారి కుమారుడు శేషయ్య గారు 1) వలేపు పెద్దకోటయ్య గారి కుమారుడు సుబ్బారావు మరియు 2) తన్నీరు సుబ్బారావు కుమారుడు శ్రీమన్నారాయణ గార్లకు జాయింటుగా రిజిస్టరు చేసిన విక్రయ పత్రము తేది 01.08.2025 న పోయినది. చీమకుర్తి యం.ఆర్.ఓ. ఆఫీసులో పని నిమిత్తం తన బైకు పై చీమకుర్తి వచ్చి పని చూసుకొని వెళ్ళే సమయంలో సదరు పత్రము పోయినది. పై రిజిస్టరు పత్రము నా క్లయింట్ కు లింకు డాక్యుమెంటు. ఆ డాక్యుమెంట్సు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు గాని, మా క్లయింటు అడ్రసుకు గాని తెలియజెయగలరని యావన్మంది ప్రజానికానికి తెలియచేయడమైనది.

ఒంగోలు

తేది : 23-10-2025 ఇట్లు

కంకర యోగిరెడ్డి
అడ్వకేటు
గోల్డెన్ టవర్స్, జిల్లా కోర్టు ఎదురు,
ఒంగోలు,
సెల్ నెం. 9705456168

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

బాపట్ల జిల్లా, చీరాల స.డి. చీరాల మండలం, ఈపురుపాలెం గ్రామ కాపురస్తుడు మునగపాటి సీతారామయ్య గారి కుమారుడు మునగపాటి శ్రీరామమూర్తి అను నేను స్వయముగా చెప్పి వ్రాయించియిచ్చిన అఫిడవిట్టు.నేను ది.16-08-2021లో చీరాల స.రి. ఆఫీసులో ఈ సర్వే నెంబరుల లో 731/3,733/1,733/2,732/3 సర్వే నెంబరులో గల డాక్యుమెంట్ నెంబర్ 6249/2021 విక్రయ దస్తావేజు ద.నెం. గా రిజిస్టరు పొందిన విధముగా నాకు హక్కు గల్గిన దస్తావేజు కలదు. ది. 18-10-2025 వ తేదీన సదరు ఒరిజినల్ దస్తావేజును బైక్ ముందు గల కవర్లో పెట్టినాను, పొరపాటుగా బైక్‌యింటి బయట పెట్టి మరిచి పోయినాను, మరసటి రోజు చూస్తే అది కనిపించలేదు, నేను ఎంత వెతికినను దస్తావేజు కనబడలేదు.కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల 7660992272 నెంబర్ సంప్రదించగలరు.

వీడని వాన

(మొదటిపేజీ తరువాయి)

తేలింది. రాచర్లలో 85.4 మి.మీ.ల వర్షం కురవగా అతితక్కువగా కురిచేడులో 11.2 మి.మీ.లు కురిసింది. పొదిలిలో 76.4, చీమకుర్తిలో 58.6, మార్కాపురంలో 57.2 మి.మీ.లు, పామూరులో 54.6 మి.మీ.లు, మర్రిపూడిలో 50.6 మి.మీ.లు కురిసింది. మిగతా మండలాల్లో 50 మి.మీ.ల లోపు వర్షపాతం నమోదైంది. వర్షాలకు పట్టణాల్లోని రోడ్ల వెంట ఉండే చిరువ్యాపారులకు, తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు అమ్ముకునే పేదలకు వర్షాలతో ఇబ్బందులు ఎదుర య్యాయి. మార్కెట్లలో వానల్లోనే కూర్చొని అమ్ముకుంటున్నారు.

రామన్నచెరువుకు గండి

నాగులుప్పలపాడు: భారీవర్షాల కారణంగా చదలవాడ రామన్న చెరువు కట్టకు గండి పడటంతో నీరు 216 జాతీయ రహదారిపై ప్రవహించింది. వరద నీరు గ్రామంలో గుండా ఎస్‌టి కాలనీలోకి ప్రవేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలసి గురువారం సాయంత్రం నాగులుప్పలపాడు మండలం, చదలవాడ గ్రామాన్ని సందర్శించి, చదలవాడ రామన్న చెరువు గట్టు దెబ్బతిన్న ప్రదేశాన్ని పరిశీలించారు. చెరువులోని నీరు ఒంగోలు-చీరాల జాతీయ రహదారి పైకి రాకుండా ఉన్న సైడు కాలువ ద్వారా వెళ్ళేలా వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హై వే అథారిటి, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సైడు కాలువలో నిలిచి ఉన్న నీటిని తొలగించి, గుండ్లకమ్మ వాగు వైపు నీటిని సరైన విధంగా మళ్లించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నేషనల్ హై వే అథారిటి ఇంజనీరింగ్ అధికారులు వెంటనే పనులను ప్రారంభించారు. చెరువు కట్టను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, భారీ వర్షాలు పడిన ప్రతిసారి ఇదే సమస్య వస్తున్నదని, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఓ లక్ష్మీప్రసన్న, ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీమతి వరలక్ష్మి, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, ఎంపిడిఒ రవికుమార్, తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

ప్రజాశక్తి- పెద్దదోర్నాల : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ మండల పరిధిలోనిపెద్ద మంతనాల గూడెంలో వైసిపి నాయకులు రచ్చబండ, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసేందుకు విడుదల చేసి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో కొర్రపోలు సర్పంచి భూమని వీరన్న, వైసిపి నాయకులు మొద్దు తిరుపతిరావు, దినపల్లి వెంకటేశ్వర్లు, గాంధీ, రమణ, వెంకటరమణ మహేష్ నాయక్ పాల్గొన్నారు.

శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-కొమరోలు : మండల పరిధిలోని దద్దవాడ సచివాయంలో రైతులకు సబ్సిడీపై గురువారం శనగ విత్తనాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని ఎడమకల్లు సొసైటీ చైర్మన్ బిజ్జం రవీంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అనుప వీరశేఖర్ ఆధ్వర్యంలో రైతులకు శనగలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 1340/2023 in O.S.No. 1109/2023

చిమ్మిరి బాలకృష్ణ ...పిటిషనర్/వాది

Vs

కొంపల్లి నాగ విజేత మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To.
కొంపల్లి నాగ విజేత, తండ్రి శివరామకృష్ణ,
హిందువు, వయస్సు 33 సంవత్సరాలు,
ఆర్/ఓ. డోర్.నెం. 58-11-6/ఎఫ్,
ఫ్లాట్ నెం. 503, భారతి టవర్స్, సంతపేట,
ఒంగోలు టౌన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

మీకు పై కోర్ట్ వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారీ నిమిత్తము శ్రీ కోర్టు వారు తేది: 21-11-2025న ఉదయం 10.30 నిమిషములకు పై కోర్టులో స్వయముగా గాని ఏజెంట్ ద్వారా గాని హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 21-11-2025

ఒంగోలు ఇట్లు

తేది: 23-10-2025 **శ్రీ గంగవరపు మార్కుబాబు**
పిటీషనర్ తరుపు అడ్వకేట్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

నోటిసు
మహారాజ శ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.32/2025

బిట్వీన్ :

Karumuru Vijaya Lakshimi ... వాది
ఎదిరి
Karumuru Padmavati And others
.... ప్రతివాదులు

To
D1 : karumuru padmavati, W/o Late karumuru Venkateswara Reddy
D2 : Karumuru Harsha Vardhana Reddy S/o Late Karumuru Venkateswara Reddy
D3 : Smt Swathi D/o Late Karumuru Venkateswara Reddy
All Are R/o Karumuru vari Palem Villege Tsunduru Mandal, Bapatla Dist

పై నెంబర్ దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటిసు నిమిత్తంము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది.31-10-2025 తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10:30 ని లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలెను. లెని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా: 31-10-2025

ఎం.పి.భీమేశ్వర్,
వాది తరపు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం. 913333157

మహారాజశ్రీ గౌవరవనియిలయన చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No:162/2023

Between:
జువ్వాజి పద్మాకర్ GPA Holder
1.చుండురి రేవంత్ కుమార్ & Another ..వాది
మరియు
1.పట్టాబి సుబ్బులు మరియు వగైరాలు..ప్రతివాదులు

To
ఉప్పుటూరి నాగమణి,
W/o కోటేశ్వరరావు,హిందూ,గృహిని,
R/o. వాటర్ ట్యాంక్ దగ్గర, మైనంపాడు,
S.N.పాడు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుస్తునందున ఈ పేపర్ ప్రకటన ద్వార దావా సమన్లు మీకు జారీ అగునట్లుగా పైకోర్ట్ వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నయెడల తేది:25-11-2025 న ఉదయం గం.10-30 నిముషాలకు మీరు గాని మీ తరపు వకీలు గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపు కొనవలసినది.లేని యెడల మీ పరోక్షమందు తిర్మనిచాబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేది :25-11-2025

చీరాల.

తేది:23-11-2025 ఇట్లు

వల్లం రమేష్‌బాబు, అడ్వకేట్
వాది తరపు న్యాయవాది
చీరాల
Cell :8885836404

NOTICE
UNDER ORDER 21 RULE 66 and 64CPC.
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No : 66/2024
in
OS No: 178/2022

Between:-
షేక్ అబ్దుల్ రహీం ....DHR
మరియు
మువ్వల సుబ్రమణ్యం ....JDR

To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం.12-31, పర్చూరు, బాపట్ల, జిల్లా

పై నంబరు గల EPని మీపై దాఖలు చేసి మీకు నోటీసులు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.03-11-2025 ఉదయం 10-30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీపరోక్షమున పిటిషన్ విచారించి తీర్మానించ బడును

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేదీ :- 03-11-2025

ఇట్లు

రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు

NOTICE
UNDER ORDER 21 RULE 66 and 64 CPC
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No. 71/2024
in
OS No. 295/2022

Between:
రాజా లిఖిత్ సిదార్ధ
Rep. by his next friend guardian father
రాజా చరణ్ కుమార్ ....DHR
మరియు
మువ్వల సుబ్రమణ్యం ....JDR

To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా..

పై నంబరు గల EPని మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.31-10-20255 ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున పిటీషన్ విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది :- 31-10-2025

ఇట్లు

రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు

రేపల్లె పురపాలక సంఘము
ఇ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ నోటీసు

రేపల్లె పురపాలక సంఘములో MPLADS నిధుల నుండి 1 వర్క్ ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్ ఫామ్ పై షార్ట్ టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్లు సంబందించిన వివరములు www.apeprocurment.gov.in వెబ్‌సైట్ నందు చూడవచ్చును.

ఎస్టిమేట్ విలువ	: రూ. 04.00 లక్షలు
బిడ్ డాక్యూమెంట్లు డౌన్ లోడ్ ప్రారంభం తేది	: ది.22-10-2025 సా.గం.06.00ల నుండి
బిడ్ డాక్యూమెంట్లు డౌన్ లోడ్ ముగింపు తేదీ	: ది.06-11-2025 సా.గం.03.30ల వరకు
బిడ్ దాఖలు ముగింపు తేదీ	: ది.06-11-2025 సా.గం.03.30ల వరకు
బిడ్ ఓపెన్ చేయు తేది	: ది.06-11-2025 సా.గం.06.00ల నుండి

(ఆర్.ఓ.సి.నెం.399/2024/ఇ1)

కమీషనర్
రేపల్లె పురపాలక సంఘము

సంప్రదిచవలసిన చిరునామా కమీషనర్
రేపల్లె పురపాలక సంఘము.
రేపల్లె, బాపట్ల జిల్లా,

ప్రజాశక్తి
శుక్రవారం 24 అక్టోబర్ 2025

వీడని వాన.. ప్రజల అవస్థలు

సముద్రతీరంలో ఎగిసి పడుతున్న అలలు

పొంగిన వాగులతో రాకపోకలకు ఇబ్బందులు

ప్రజాశక్తి-సింగరాయకొండ

తుపాను ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. గురువారం నాడు వర్షాలు పడుతూనే ఉన్నాయి. సముద్ర తీరంలో అలల ఉధృతి తీవ్రంగా ఉంది. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా బోట్లను సురక్షిత ప్రాంతాలకు తరలించుకునే పనిలో పడ్డారు. తహశీల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో పాకల, ఊళ్లపాలెం గ్రామాల్లో మత్స్యకారులకు సముద్ర వేటకు వెళ్లకుండా ఉండాలని సూచిస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షణ చేస్తున్నారు. ఎంపిడిఒ డి.జయమణి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ద్వారా అప్రమత్తంగా గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు.

ఏడుగుండ్లపాడులో మునిగిన రోడ్లు

మద్దిపాడు : తుఫాను కారణంగా గత రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు గ్రామంలోని రోడ్లన్నీ వర్షానికి

వెలిగండ్లలో మొలకెత్తిన సజ్జను చూపుతున్న రైతు

ఏడుగుండ్లపాడు కాలనీలో నిలిచిన వర్షపు నీరు

మునిగిపోయాయి. నీరు పోయేందుకు దారి లేకపోవడంతో ఎస్సీ కాలనీలోని రోడ్లన్నీ వర్షపు నీటితో దర్శనమిస్తున్నాయి. దీనివలన కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతిసారి వర్షాలు పడే సందర్భంలో ఇదే పరిస్థితి నెలకొంటుందని ఈ సమస్య నుండి తమను గట్టెక్కించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదులు చేశామని అయినా ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు వ్యాపించి విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని వెంటనే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

రైతుల కష్టం నీళ్ల పాలు

వెలిగండ్ల : రైతుల కష్టం వర్షానికి నేలపాలు అయినదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరు గాలం కష్టపడి పండించి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం కారణంగా తడిసి కంకులు మండేలలోనే మొలకలు వచ్చాయి. మొగళ్ళూరు, వెలిగండ్ల మరపగుంట్ల మొటుపల్లి ఇమ్మడి చెరువు, వెదుళ్ళ చెరువు, గుడిపాటిపల్లి జిల్లాపాలెం, రాళ్లపల్లి, తదితర గ్రామాల్లో ఏడాది 980 హెక్టార్లలో సజ్జ పంటను రైతులు పండించారు. ఈ మూడు రోజుల కురిసిన వర్షానికి దాదాపు 80 హెక్టార్లలో సజ్జ కంకులు తడిసి ముద్ద కావడంతో మొలకలు వచ్చి పంట మొత్తం నష్టం జరిగింది. చేతి

మంగమూరు రోడ్డులో నల్లవాగుపై ప్రవహిస్తున్న నీరు

కాడికి వచ్చిన పంట నీటిపాలైందని పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు ఆవేదన చెందుతున్నారు.

సంతనూతలపాడు: మంగమూరు-ఒంగోలు వెళ్లే ప్రధాన రహదారిలోనున్న నల్లవాగు గత రెండు రోజుల నుండి వర్షపు నీటితో ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పలు గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఒంగోలు -మంగమూరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.ఆ నల్ల వాగును, సంతనూతలపాడు సమీపంలో గల తంబళ్లగుంట వాగును, సమీపంలోని ఎస్సీ కాలనీని తాహసిల్దార్ ఎస్ ఎల్ నారాయణ రెడ్డితో కూడిన రెవెన్యూ బృందం గురువారం పరిశీలించారు. ఇందుకుగాను రెవిన్యూ టీములను తహశీల్దార్ నారాయణరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో తగు జాగ్రత్తల పట్ల ప్రజలకు ఆయన పలు సూచనలు చేసారు. వాగులు వద్ద నీరు దిగువకు సక్రమంగా పోతున్నాయా లేదా అని ఆయన పరిశీలించారు. అయితే మంగమూరు- ఒంగోలు మధ్యనున్న నల్లవాగు వద్ద వరద నీరు తగ్గితే తప్ప రాకపోకలు కొనసాగవు. మండలంలో నల్ల వాగు వద్ద తప్ప మిగతా ప్రాంతాల్లో నేటి వరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగ లేదు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ నాగరాజు

చోరీ కేసులో మహిళ అరెస్టు

రూ.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు బస్టాండ్‌లో ఓ మహిళ బ్యాగులోని బంగారం దొంగతనం చేసిన కేసులో మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ఆమె నుంచి రూ.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఒంగోలు వన్‌టౌన్ సిఐ వై.నాగరాజు వివరాలు వెల్లడించారు. టంగుటూరు మండలం, సర్వేరెడ్డిపాలెంకు చెందిన పోపూరి సుమతి అక్టోబర్ 1న పర్చూరులో బంధువుల ఇంటికి వెళ్లడానికి ఒంగోలు బస్టాండుకు వచ్చారు. ఆమె బ్యాగ్‌లో సుమారు 20 సవర్ల బంగారు నగలు చోరీకి గురయ్యాయి. సుమతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు గురువారం చీరాలలోని పేరాల రామ్‌నగర్‌కు చెందిన కంపద్వారకను అదుపులోకి తీసుకున్నారు. ఆమె నుంచి రూ.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

బోల్తా పడిన గ్రానైట్ ట్రాలీ

గ్రానైట్ ట్రాలీ బోల్తా

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని రామతీర్థం ఆర్‌ఎల్‌పురం రోడ్డుపై గ్రానైట్ తరలిస్తున్న ట్రాలీ బోల్తా కొట్టింది. గురువారం సాయంత్రం క్వారీ నుంచి రాయిని ఫ్యాక్టరీకి ట్రాలీపై రవాణా చేస్తుండగా రోడ్డు గోతులమయం కావడంతో వర్షిని గ్రానైట్స్ ఎదురు గోతిలోకి దిగిన ర్యాలీ ఒక్కసారిగా బోల్తా కొట్టింది. నిత్యం ఎప్పుడూ రద్దీగా ఉండే ఆ రోడ్డుపై అదే సమయంలో ఇతర వాహనాలు , మనుషులు గాని వెళ్లకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆర్ఎల్ పురం నుంచి రామతీర్థం వరకు క్వారీల నుంచి, ఫ్యాక్టరీల నుంచి నిత్యం వందలాది వాహనాలు తిరిగాడు తుంటాయి. ఈ రోడ్డు మోకాటి లోతు గోతులతో నిండి ఉంది. వర్షాల వలన గోతుల నిండుగా నీరు నిల్వ ఉంది. రాజకీయ కారణాలతో, వర్గ కారణాలతో సయోధ్య కుదరకపోవడం వల్ల ఈ రోడ్డు దీనావస్థలో ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని ప్రత్యేక దృష్టి పెట్టి రోడ్డును వేయాలని పలువురు కోరుతున్నారు. లేకపోతే భారీ ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది.

కోరం లేక మండల సమావేశం వాయిదా

ప్రజాశక్తి-పీసీపల్లి

కోరం లేక పిసిపల్లి మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు స్థానిక ఎంపిడిఓ జీవీ కృష్ణ రావు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు ఎంపిపి జఫన్య అధ్యక్షతన పిసిపల్లి మండల సమావేశం జరుగుతుందని మొదట ప్రకటించారు. ఎంపిపి జఫన్యా అనారోగ్య కారణంగా రాలేనని తెలిపారు. చెరుకూరి ప్రసన్న, బందారు రామకృష్ణ వైఎస్ ఎంపీపీలుగా ఉన్నారు. మీరు కూడా సమావేశానికి హాజరు కాలేదు. సభ్యులు ఎక్కువమంది హాజరు కాకపోవటంతో సమావేశం నిర్వహించలేదు. మురుగుమ్మి ఎంపిటీసీ చెరుకూరు సతీష్ కుమార్ నేరేడుపల్లి ఎంపిటీసీ వెన్నపూస బాలకృష్ణ రెడ్డి, చింతగుంపల్లి ఎంపిటిసి భూమిరెడ్డి కొండారెడ్డి మాత్రమే హాజరయ్యారు. పీసీపల్లి మండలం మొత్తం మీద 11 మంది ఎంపీటీసీలు ఉన్నారు. కోరం అయ్యేందుకు మూడోవంతు అనగా నలుగురు సభ్యులు హాజరు కావాలి. కానీ కేవలం ముగ్గురు మాత్రమే హాజరు కావడంతో వాయిదా వేశారు. గత 25 సంవత్సరాలుగా సభ్యులు సకాలంలో హాజరు కాక, కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా వేయడం ఇదే మొదటిసారి. ఎక్కువమంది ప్రజాప్రతినిధుల బాధ్యతారాహిత్యం వల్లే సమావేశం జరగలేదని పలువురు చర్చించుకుంటున్నారు. సమావేశాన్ని తిరిగి శుక్రవారానికి వాయిదా వేసినట్లు ఎంపిడిఓ జీవి కృష్ణారావు తెలిపారు.

పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం

ప్రజాశక్తి-మద్దిపాడు

గ్రామంలో పర్యటిస్తున్న సర్పంచ్ సుబ్బారావు

గ్రామంలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ పూనూరి సుబ్బారావు తెలిపారు. గురువారం గ్రామంలో పర్యటించి పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా వర్షపు నీరు ఎక్కడ నిల్వ లేకుండా బయటకు వెళ్లిపోయే విధంగా చూస్తున్నామని చెప్పారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్త భరత్ రావు, పంచాయతీ కార్యదర్శి రాజా రమేష్, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడానికి వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. గురువారం కె.వి పాలెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ప్రైవేటుపరం ప్రైవేటుపరం చేయడానికి పూనుకోవడం పేదలకు వైద్యాన్ని దూరం చేయడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎర్రగుంట్ల మోహన్‌రావు, ఎర్రగుంట్ల వసంతరావు, పి పేరయ్య, నల్లూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు: ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటీకరించడానికి వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల సేకరణ భాగంగా గురువారం గంగ దొనకొండ గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు ఎన్నాబత్తుల సుబ్బయ్య హాజరై మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అనుమతిస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక

కురిచేడులో కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైసీపీ నేతలు

వాటిని ప్రైవేట్టించటానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి షేక్ సైదా, మాజీ ఎంపిపి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, ఆసుపల్లి చెన్నారెడ్డి, కొబిబిసి వెంకటేశ్వర్లు, గోదాల సుబ్బారెడ్డి, లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, కర్నాటి వెంకటేశ్వర్ రెడ్డి, లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, గూడూరు ఎస్సీ రత్నం, వరికూటి బాలు, గండే గంగయ్య, గూడూరి భాస్కర్, భూదాల సుబ్బయ్య, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్శి: వైసీపీ విద్యార్థి విభాగం జోనల్ ప్రెసిడెంట్ దుగ్గిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు పడిగిపాటి అంజిరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు యర్రబోలు మహేంద్ర రెడ్డి, అధ్యక్షుడు ఆఫ్రిది, వింగ్ అధ్యక్షుడు దుగ్గిరెడ్డి నాగేంద్ర రెడ్డి, యువజన విభాగం జిల్లా సెక్రటరీ యరమల మధుసూదన్ రెడ్డి, మాజీ యువజన విభాగం అధ్యక్షుడు మేకల కృష్ణ రెడ్డి విద్యార్థి విభాగం నాయకులు లోకేష్,పవన్ కుమార్ రెడ్డి ,నాగార్జున, సాయి, చింత, నాగూర్, ఇస్మాయిల్, ఎలిజోర్, షరీఫ్, ప్రసాద్, రఫీ మరియు కాలేజీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ నీరు తాగేదెలా..?

రంగుమారి దుర్వాసన వస్తున్న కుళాయి నీరు

ప్రజాశక్తి-టంగుటూరు

రంగుమారిన నీరు

టంగుటూరు పంచాయతీలోని బుచ్చిరాజుపాలెం ఎస్సీ కాలనీలో కుళాయిల ద్వారా వచ్చిన మంచినీరు రంగుమారి దుర్వాసన వస్తున్నాయి. ఈ నీరు తాగేదెలా? అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. గురువారం ఉదయం డ్రైనేజీ నీటితో కలిసి దుర్గంధ పూరితమైన నీరు వచ్చాయి. బుచ్చిరాజుపాలెం కాలనీలో 400కు పైగా జనాభా ఉన్నారు. అసలే వర్షాకాలం, బయటకు వెళ్లే మార్గం లేదు. బయట నుంచి నీరు తెచ్చుకోవాలంటే వర్షం ఎటూ పోనీయడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, కుళాయి పైపులు ఎక్కడ డ్రైనేజీలో కలిశాయో వాటిని వెలికి తీయాలని అంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రైతులను నెట్టేయటానికే సోలార్ ప్రాజెక్ట్

- సోలార్ రైతుల కోసమా? ప్రైవేట్ వ్యాపారుల కోసమా?
- మామిళ్ళపల్లి రైతులతో ప్రభాకరరెడ్డి

ప్రజాశక్తి - పంగులూరు

విద్యుత్తు మనిషి జీవనంలో చాలా విలువైనదిగా మారిందని, ఆ విద్యుత్తును తయారు చేసేందుకు ఉపయోగించే సోలార్ ప్రాజెక్టులు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలి కానీ, రైతులను తమ పొలాల నుండి తరిమివేసి, వ్యాపారులకు రూ.కోట్లు సంపాదించి పెట్టే సరుకులా మారకూడదని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకరరెడ్డి అన్నారు. ప్రభుత్వం సోలార్ ప్రాజెక్టులను రైతుల క్షేమం కోసం నిర్మిస్తుందా? లేక ప్రైవేట్ వ్యాపారుల లాభాలు కోసమా? అని ప్రశ్నించారు. బల్లికురవ మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు, సంతమాగులూరు మండలంలోని మామిళ్ళపల్లిలోని రైతుల భూములను సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్నారని, అనేక మంది రైతులు భూములు ఇచ్చేందుకు నిరాకరి స్తున్నారన్న విషయం తెలుసుకొని రెండు గ్రామాలను గురువారం సందర్శించారు. ఆ గ్రామాల్లోని రైతులతో మాట్లాడారు. మామిళ్ళపల్లిలోని రాముల వారి గుడి దగ్గర రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడ సోలార్ ద్వారా కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వం కొన్ని ప్రైవేటు కంపెనీలకు ఈ సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. నేరుగా ప్రభుత్వమే ఈ ప్రాజెక్టులను నిర్మిస్తే ఇబ్బంది లేదని, కొన్ని ప్రైవేటు కంపెనీలకు అవకాశం కల్పించడం వలన వాళ్ల మధ్య దళారీలను ఆశ్రయించి రైతుల దగ్గర భూములను అన్యాయంగా సేకరిస్తున్నారని అన్నారు. రైతుల్లో కొంత

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకరరెడ్డి

మంది ఆర్థిక ఇబ్బందుల వలన, పంటలు సక్రమంగా పండక, డబ్బులు అవసరంతో పొలాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. అయితే భూములను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వటం రైతులకు భవిష్యత్తులో అనేక ఇబ్బందులు తెచ్చిపెడుతుందని అన్నారు. భూములు అమ్ముకున్న తరువాత డాక్యుమెంట్లు కంపెనీ చేతులకు వెళ్ళిపోతుందని, ఒకసారి రైతు చేతి నుండి భూమి వెళ్లిపోయిన తర్వాత ఇక దాన్ని సంపాదించుకోవటం సాధ్యమయ్యే పని కాదని అన్నారు. రైతుల భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు నాశనం చేసుకోవట మేనని చెప్పారు. భూమి అమ్మ వద్దని అన్నారు. భూములు అమ్మిన తరువాత రైతులే కాకుండా ఆ భూమిలో పనిచేసే వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. 2013 భూ సేకరణ, పునరావాస చట్టం ప్రకా రం గ్రామాల్లో 80 శాతం ప్రజలు అంగీకరిస్తేనే ప్రైవేట్ కంపెనీలు భూమిని తీసుకోవాలని, ప్రభుత్వమైతే 70 శాతం ప్రజలు అంగీకారం కావాలని చెప్పారు. భూములను కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం కింద నాలుగు వంతులు ఇవ్వాలని చెప్పారు. గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పరిహారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట సవరణ చేశాయని అన్నారు. రైతుల భూములు తీసుకునేట ప్పుడు వారసత్వ భూమితో పాటుగానే పేదలు సాగు చేసుకునే ప్రభుత్వ భూములకు సమానంగా పరిహారం ఇవ్వాలని చెప్పారు. రైతులను భూముల నుండి బయటకు నెట్టేయటానికే ఈ సోలార్ ప్రాజెక్టులు వచ్చాయని అన్నారు. వీటిని రైతులంతా ఐక్యంగా ఉండి వ్యతిరేకించాలని కోరారు. 2013 చట్టంలో ఇంకా అనేక రైతు ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని, రైతుల అనుమతితోనే భూములు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలుపనేని రామారావు మాట్లాడుతూ రైతులంతా ఐక్యంగా ఉంటే ఏ కంపెనీ చేయలేదని, భూములను సోలార్ ప్రాజెక్టుకు ఇవ్వటం ఇష్టం లేని రైతులంతా కలిసికట్టుగా ప్రాజెక్టు నిర్వాహకుల మోసాలను ఎదిరించాలని అన్నారు. అనంతరం 'సోలార్ ప్రాజెక్టులకు మా భూములు ఇవ్వము' అని, రైతులంతా ఐక్యంగా ఉండాలని' నినాదాలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, గొల్లపూడి అంజయ్య, రైతులు వీరవల్లి పూర్ణచంద్రరావు, సన్నిబోయిన కొండలు, బోడిపూడి వెంకటేశ్వర్లు, చింతలపూడి నిరంజనరావు, వీరవల్లి ఆదిశేషు, గంధ్రి శ్రీనివాసరావు, ముప్పా నాగేశ్వరరావు, మందలపు రత్తయ్య, మందలపు నరేంద్ర, గుడిపూడి వేణు, మక్కెన రామాంజనేయులు పాల్గొన్నారు.

సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రేపల్లె

కార్మిక సమస్యల పరిష్కారం లక్ష్యంగా విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ కోరారు. సిఐటియు జిల్లా మహాసభలు రేపల్లెలో విజయవంతమైన సందర్భంగా స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు నాయకులు, నేతల ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. ముందుగా ఉద్యమగీతాలు ఆలపించిన అనంతరం సభకు ప్రాతినిధ్యం వహించిన నాయకులకు అభినందనలు తెలిపారు. సిఐటియు పట్టణ కన్వీనర్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మజుందార్ మాట్లాడుతూ సెప్టెంబర్‌లో రెండు రోజుల పాటు రేపల్లెలో జరిగిన సిఐటియు జిల్లా మహాసభలు జయ ప్రదంగా నిర్వహించారని అన్నారు. రాబోయే

మాట్లాడుతున్న సిఐటియు ప్రధాన కార్యదర్శి మజుందార్

కాలంలో కార్మిక హక్కులు కాపాడబడాలన్న, కనీస వేతనాలు, కార్మిక చట్టాల అమలు కోసం, కార్మిక హక్కులు రక్షించుకోవాలన్న ఐక్య ఉద్యమాలు నిర్వహించడమే ఏకైక మార్గమని అన్నారు. రాష్ట్రంలో 13 గంటల పని విధానం, కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించడం కోసం విశాఖపట్నంలో డిసెంబర్ 31, జనవరి 1, 2, 3, 4 జరిగే 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ట్రెజరర్ సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ శ్రామిక మహిళల వేతనాలు పెంచాలని, అసంఘటిత రంగంలో ముఠా, ఆటో, భవన నిర్మాణ తదితర రంగాల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీసం ప్రమాదాల్లో చనిపోతే బీమా అమలు కాని పరిస్థితిని ఏర్పడిందని అన్నారు. గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వాలు భవన నిర్మాణ సంక్షేమం పునరుద్ధించాలని అన్నారు. సమావేశంలో అంగన్వాడి, ముఠా, ఆటో, రైస్మిల్, ఆర్టీసీ, హైర్ బస్, మున్సిపల్, విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ల ప్రతినిధులు జె ధర్మరాజు, డి ప్రభాకార్, బి సురేష్, యు రామకృష్ణ ప్రసాద్, ఎం వెంకటేశ్వరరావు, ఎన్ కృష్ణకుమారి, టి నిర్మలజ్యోతి, కె రమేష్, బి అగస్టిన్, ఎస్కె షకీరా, నాంచారమ్మ పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గ పరిధిలోని రైతులకు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యవసాయ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. గతంలో కొందరు అన్నదాతలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. యూరియా, డిఎపి వంటి ఎరువులు అవసరమైన రైతులకూ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అధిక ధరలకు, బ్లాక్‌లో ఎరువులు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడినంత యూరియ, డిఎపిని కేంద్రం నుంచి తీసుకొచ్చేందుకు సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అధికారులు చర్యలు చేపట్టారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు నష్ట పోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెఫెడ్ ద్వారా ఎరువుల విక్రయాలు పెంచడానికి

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులకు మరింత ఉపయుక్తంగా ఉండేలా కేంద్రం నుంచి మార్కెఫెడ్‌కు వచ్చే ఎరువుల శాతాన్ని ప్రైవేటు దుకాణాదారుల కంటే ఎక్కువ పెంచేలా కేంద్రాన్ని కోరాతామని చెప్పారు. వ్యవసాయ మార్కెట్ యార్డులకు వచ్చే పన్నుల ఆదాయాన్ని రైతుల అవసరానికి తగ్గట్లు వినియోగించేలా త్వరలోనే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతు పక్షపాతి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు.

సూర్యలంక బీచ్‌లో పరిశీలిస్తున్న అధికారులు

బీచ్ పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - బాపట్ల

వాయుగుండం ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాలతో సూర్యలంక తీరంలో సముద్రపు అలలు ఎగసిపడుతున్న నేపథ్యంలో పరిస్థితి పరిశీలించేందుకు ఆర్డీఒ పి గ్లోరియా, తహశీల్దారు సలీమా, రూరల్ సీఐ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ్‌రెడ్డి గురువారం సూర్యలంక బీచ్ సందర్శించారు. సూర్యలంక సముద్ర స్నానానికి వచ్చే పర్యాటకులు ఎక్కువ లోతు వెళ్ళ కుండా చూడాలని గజ ఈతగాళ్లకు సూచించారు. గజ ఈత గాళ్ళు, పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు తీర ప్రాంతాన్ని గమనించాలని అన్నారు. జాలర్లను సముద్రంలోకి చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. వాయు గుండం తీవ్ర రూపం దాల్చి తుఫానుగా మారే పరిస్థితి ఏర్పడితే తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలకు సూచించారు.

పవన్ కళ్యాణ్‌కుకు శుభలేఖ అందిస్తున్న నరేంద్రవర్మ

డిసిఎం పవన్‌కళ్యాణ్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి - బాపట్ల

శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తనయుడు రాకేష్ వర్మ వివాహ ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం కె పవన్ కళ్యాణ్‌కు గురువారం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. నవంబర్ 11న మంగళగిరి సికె కన్వెన్షన్ హాల్లో జరిగే వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరు కావాలని పవన్ కళ్యాణ్‌కు కళ్యాణ శుభలేఖ నరేంద్రవర్మ అందజేశారు.

బౌద్ధ స్తూపం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న సొసైటీ సభ్యులు

పర్యాటక కేంద్రంగా బౌద్ధ స్తూపం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక బౌద్ధ స్తూపాన్ని అమరావతికి ధీటుగా అభివృద్ధి చెయ్యాల్సిన అవశ్యకత ఉందని బుద్ధిస్టు సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు వై హరిబాబు అన్నారు. జాతీయ సొసైటీ అధ్యక్షులు చంద్ర బోస్ కుటుంబ సభ్యులైన హరిబాబు కుటుంబం బౌద్ధ స్తూపాన్ని సందర్శించారు. స్తూపం వద్ద బుద్ధుని, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భట్టిపోలు బౌద్ధ స్తూపం ఎంతో ప్రసిద్ధి చెందిందని అన్నారు. కానీ అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన బౌద్ధ స్తూప ప్రాచుర్యాన్ని భవిష్యత్తు తరాలకు గుర్తుండిపోయే విధంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి నివేదించి చర్యలు తీసుకుంటామని వివరించారు. రాష్ట్రంలోని 42 స్థూపాల తోపాటు ఈ ప్రాంతంలోని అమరావతి, భట్టిప్రోలు, ఘంటసాల స్థూపాలను సందర్శించి వాటి అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. బౌద్ధ భిక్షువులకు అవసరమైన కనీస వసతులు ఇక్కడ లేకపోవటం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో బుద్ధిస్టు సొసైటీ సభ్యులు వై కొండలరావు, కెకె బాజీ ఉన్నారు.

చిరు ధాన్యాల శిక్షణలో మాట్లాడుతున్న డిడి స్మిత్

పారిశ్రామిక అవకాశాలు సృష్టించుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామీణ యువ రైతులు వ్యవసాయ రంగంలో చిరు ధాన్యాల ఉత్పత్తుల ద్వారా నూతన పారిశ్రామిక అవకాశాలు సృష్టించుకోవాలని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డిడి స్మిత్ అన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయం పరిధిలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రైతులకు చిరుధాన్యాల ఉత్పత్తుల విక్రయాలు విలువ ఆధారిత వృద్ధిపై ఒకరోజు శిక్షణలో స్మిత్ మాట్లాడారు. చిరుధాన్యాలు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలుగా గుర్తింపు పొందుతున్న నేపథ్యంలో వాటి ఉత్పత్తులు తయారీ ద్వారా రైతులు అధిక ఆదాయం పొంద వచ్చున్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి ఆధునిక సాంకేతికత అన్నదాతలకు అందుబాటులోకి తెస్తోందన్నారు. చిరు ధాన్యాల ప్రాసెసింగ్‌పై అనుసరించాల్సిన పద్ధతులు, యంత్రాలు, ప్యాకింగ్, మార్కెటింగ్‌కు అనుసరించాల్సిన విధానాలు కళాశాల విభాగాధిపతులు రైతులకు వివరించారు. కార్యక్రమంలో విభాగాల అధిపతులు జి రవిబాబు, బి శ్రీనివాసులరెడ్డి, కెవిఎస్ రామిరెడ్డి, ఎస్ విష్ణువర్ధన్, కె లావణ్య, పూండ్ల, మూర్తి రక్షణ నగర్, నందిరాజుతోట రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో

నిందితుడికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

దళిత యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన అట్రాసిటీ కేసులో ఒంగోలు ఏడవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ.35 వేల జరిమానా, వారి తల్లిదండ్రులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

బేస్తవారిపేట గ్రామం మరియు మండలానికి చెందిన నిందితుడు దూదేకుల సైదావలి (22), బాధితురాలు (24)తో పరిచయం పెంచుకుని, 2020 నుండి ప్రేమిస్తున్నానని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి.. మోసం చేశాడు. ఈ నేపథ్యంలో బాధితురాలితో సన్నిహితంగా ఉంటున్నాడు. బాధితురాలు అదే విషయాన్ని పెద్దలకు చెప్పగా పెద్దలు నిందితుడు కుటుంబంతో చర్చలు జరిపారు. చర్చల సమయంలో నిందితుడు సైదావలి (ఎ1), అతని తండ్రి ఖాదర్ వలి (48) (ఎ2), మరియు తల్లి కాశమ్మ (39) (ఎ3) బాధితురాలు ఎస్సీ మాల కులానికి చెందినవారైందున ఆమెను వివాహం చేసుకోబోమని పేర్కొంటూ.. నువ్వు చేసేది చేసుకోమని బెదిరించారు.

తదుపరి భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంభం పోలీస్ స్టేషన్‌లో యస్.సి/యస్.టి అత్యాచార నిరోధక చట్టం-1989, తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు కేసు నమోదు చేయగా, అప్పటి మార్కాపురం డిఎస్పీ ఎం.కిశోర్ కుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి, నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపారు. అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై ప్రశాంతి కుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. ఒంగోలు ఏడవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి టి రాజా వెంకటాద్రి నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు నిచ్చారు.

డంప్ చేస్తున్న వారిని హెచ్చరిస్తున్న ఎస్ఐ శ్రీను

ఖాళీ స్థలాలలో వ్యర్థాలు డంప్ చేస్తే చర్యలు

కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలాల్లో చెత్త లేదా ఇతర వ్యర్థాలను వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. గుంటూరు రోడ్‌లోని ఎ-1 ఫంక్షన్ హాలు ఉత్తరం వైపున గల ఖాళీ ప్రవేటు స్థలాలతో కొందరు ఇళ్ళు పడగొట్టిన వ్యర్థాలను తీసుకుని వచ్చి అక్కడ డంప్ చేస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు ఫిర్యాదు చేశారు. దీనిపై ఒకటవ డివిజన్ ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఆ ప్రాంతానికి వెళ్లగా ఒక ప్రవేటు బ్రోకర్ ఈ ప్రాంతంలో వ్యర్థాలను డంప్ చేస్తుండగా ఆ ట్రాక్టర్‌ని పట్టుకొని ఒంగోలు పట్టణ ట్రాఫిక్ యస్.ఐ శ్రీను ద్వారా జరిమానా విధించారు. ఎవరైనా వ్యర్థాలను ఒంగోలు పట్టణ పరిధిలోని రహదారుల వెంట గానీ, పబ్లిక్, ప్రైవేటు స్థలాలో గానీ పడేసిన యెడల వాహనాలు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

అధికారులతో మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

పత్తి కొనుగోళ్లు

సజావుగా జరిగేలా చూడండి

- నవంబర్ మొదటి వారంలో కొనుగోళ్లు ప్రారంభం
- జేసీ ఆర్.గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో పత్తి కొనుగోళ్ళు సజావుగా జరిగేలా చూడాలని, నవంబర్ మొదటి వారంలో మార్కాపురం ఏఎంసిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక జెసి ఛాంబర్‌లో గురువారం పత్తి కొనుగోళ్ళలలో భాగంగా జిల్లా కమిటీ సమావేశం గురువారం జరిగింది. తొలుత సమావేశ కన్వీనర్, జిల్లా అగ్రి ట్రేడ్, మార్కెటింగ్ అధికారి వరలక్ష్మి, జిల్లాలో పత్తి పంట విస్తీర్ణం, దిగుబడిని సంయుక్త కలెక్టర్‌కు వివరించారు. జెసి మాట్లాడుతూ సిసిఐ బయ్యర్లు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పత్తి కొనుగోలు చేయాలన్నారు. పత్తిని కొనుగోలు కేంద్రం నుండి జిన్నింగ్ మిల్లుకు తీసుకెళ్ళే సమయంలో రవాణా ఇబ్బందులు కలగకుండా ఉప రవాణా కమిషనర్ చర్యలు చేపట్టాలని సూచించారు. పత్తి కొనుగోళ్ళు నవంబర్ మొదటి వారం నుంచి మార్కాపురం మార్కెట్ యార్డ్‌లో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామని జెసి తెలిపారు. సమావేశంలో మార్కెటింగ్ ఏడీ వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల, ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు, ఎంవిఐ సురేంద్ర ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొత్తపట్నంలో 15.6 సెం.మీ.ల వర్షం

ప్రకాశం జిల్లాలో దంచికొడుతున్న వాన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ప్రకాశం జిల్లాలో భారీ వానలు దంచికొట్టాయి. జిల్లావ్యాప్తంగా కురిసిన వర్షాలతో 75.1 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కొత్తపట్నం, ఒంగోలు అర్బన్, ఒంగోలు రూరల్‌లో 15 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసింది. సింగరాయకొండలో 12.2 సెంటీమీటర్ల వర్షం కురియటం విశేషం. రాచర్ల, పామూరు, సిఎస్‌పురం, సంతనూతల పాడు, పొదిలి, వెలిగండ్ల మండలాలలో 10 సెంటీమీటర్లకు పైగా భారీ వర్షం కురిసింది. భారీ వర్షాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో వివిధ మండలాలలో నమోదైన వర్షపాతం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. రాచర్లలో 11.8 సెంటీమీటర్లు, పామూరులో 11.2 సెంటీ మీటర్లు సిఎస్‌పురంలో 10.7 సెంటీమీటర్లు, సంతనూతలపాడులో 10.6 సెంటీమీటర్లు, పొదిలిలో 10.2, వెలిగండ్లలో 10.1 సెంట్లీ మీటర్ల వర్షం కురిసింది. పొన్నలూరులో 87.6 మిల్లీమీటర్లు, తర్లుపాడులో 84.4, కొనకనమిట్లలో 80.6, కంభంలో 79.2, పిసిపల్లిలో 79.2, మార్కాపురంలో 73.9, జరుగుమల్లిలో 73.3, నాగులుప్పలపాడులో 72, మర్రిపూడిలో 71.1, చీమకుర్తిలో 68.7, పెద్దారవీడులో 67.5, కొండపిలో 66, టంగుటూరులో 64.4, కొమరోలులో 63,6, గిద్దలూరులో 59.9, మద్దిపాడులో 58.2, బేస్తవారపేటలో 56,3, అర్ధవీడులో 54.2, దోర్నాలలో 53.6, త్రిపురాంతకంలో 50.4, కనిగిరిలో 49.8, దొనకొండలో 48.2, హెచ్‌ఎంపాడులో 47.2, పుల్లలచెరువులో 34.2, యర్రగొండపాలెంలో 34.2, దర్శిలో 33.3, కురిచేడులో 30.3, తాళ్ళూరులో 27.8, ముండ్లమూరులో 22.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

పొంగిన వాగులు..మునిగిన పొలాలు

- కొనసాగుతున్న భారీవర్షాలు
- అప్రమత్తమైన అధికారులు
- వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్, జేసీ

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

వాగులను పరిశీలిస్తున్న జేసీ భావన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో జిల్లా అంతటా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇంకొల్లు, పర్చూరు, మార్టూరు,కారంచేడు మండలాల పరిధిలోని వాగులు పొంగడంతో గ్రామాలకు రాకపోకలు నిలచిపోయాయి. రెవెన్యూ,పోలీస్ అధికారులు అప్రమత్తమై రహదారుల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. భారీ వర్షాల కారణంగా చెరువులు నిండి గట్లు తెగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు.

వర్షాల కారణంగా ఖరీఫ్ లో సాగు చేసిన వరి పైరు కొంత మేర నేలవాలింది. ప్రస్తుతం పొట్ట దశలో, కొంత కంకి దశలో ఉన్న వరి దిగుబడికి ఈ వర్షాల కారణంగా నష్టం వాటిల్లుతుందనే ఆందోళనలో రైతులు ఉన్నారు. కొంత ఉంది.లోతట్టు భూముల్లో సాగు చేసిన వేరుశనగ, మినుము, శనగ పొలాలు నీట మునిగాయి.వర్షాలు ఎక్కువ రోజులు ఇలానే ఉంటే పంటకు నష్టం జరిగే పరిస్థితులున్నాయి.

జిల్లావ్యాప్తంగా గురువారం 789.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. చీరాల, వేటపాలెం, కారంచేడు, అమృతలూరు, చినగంజాం,చుండూరు, ఇంకొల్లు, మార్టూరు యద్దనపూడి మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదయింది.జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట లు గురువారం భారీ వర్షాల ప్రభావం ఉన్న మండలాల్లో పర్యటించి అధికారులకు తగిన సూచనలు చేశారు.

భారీ వర్షాలతో వాగులు పొంగి పారుతుండడంతో చీరాల డివిజన్ లోని ఇంకొల్లు మండలంలోని వంకాయల పాడుకు వెళ్ళు రోడ్డు బ్లాక్ అయినందువలన కారంచేడు రోడ్డు మార్గం వినియోగించుకోవాలని, కారంచేడు మండలంలోని తిమిత్తిపాడు, కేశవరప్పాడు వెళ్ళు రోడ్డు బ్లాక్ అయినందు వలన కొరిశపాడు రోడ్డు మార్గం వినియోగించుకోవాలని, ఇంకొల్లు మండలంలోని దుద్దుకూరుకు వెళ్ళు రోడ్డు బ్లాక్ అయినందువలన ముప్పాళ్ళ రోడ్డు మార్గం వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ఆస్తి,ప్రాణ నష్టం జరుగకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం బాపట్ల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మండల, గ్రామ స్థాయి అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 08643-220226 నంబర్‌లో కాంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ, వ్యవసాయ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పవిత్ర కార్తీక మాసం పుణ్య స్నానాలకు వచ్చే భక్తులు ప్రస్తుతం ఎక్కువగా వర్షాలు కురుస్తున్నాయి గనుక అనువైన వాతావరణ పరిస్థితులను చూసుకొని జాగ్రత్తగా రావాలని జిల్లా కలెక్టర్ కోరారు.అలానే కాలువల ద్వారా వచ్చే నీటితో చెరువులు నింపాలని, జిల్లా లో వర్షాల నేపథ్యంలో ఎటువంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

పర్చూరులో నీటమునిగిన పొలాలు

డీపీవో సిబ్బంది

విధులను సక్రమంగా నిర్వర్తించాలి

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలన విభాగంలో ఆయన గురువారం పరిశీలించారు. ఒక్కోక్క విభాగం యొక్క పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రికార్డ్స్ ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు మినిస్టీరియల్ స్టాఫ్ యొక్క విధుల గురించి ఎస్పీ ఆరా తీశారు. డీపీవో సిబ్బంది వారి సెక్షన్లలో విధులు సమర్ధవంతం గా నిర్వహించేందుకు తగిన సూచనలు చేశారు. ఆయా సెక్షన్ల సిబ్బంది పనితీరును సూపరిండెంట్ లు తరచుగా తనిఖీ చెయ్యాలని, అన్ని ఫైల్స్ పెండింగ్ లేకుండ సకాలంలో పూర్తి చెయ్యాలని, రికార్డ్స్ ను క్రమపద్దతిలో ఉంచుకోవాలని ఆదేశించారు. హ్యూమన్ రైట్స్, ఎస్సీ,ఎస్టీ, మహిళా కమీషన్ ఇతర కమిషన్ల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించి రిప్లైలు నిర్ణీత సమయంలో పంపించాలని సూచించారు. సిబ్బంది వారివారి విధులలో అందరూ సమయపాలన పాటించాలన్నారు. విధులను సక్రమంగా, సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించినా, ఫైల్స్ త్వరగా పరిష్కరించకుండా పెండింగ్లో ఉంచినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట ఏవో శ్రీనివాసరావు, ఎస్బి సీఐ నారాయణ తదితరులు ఉన్నారు.

పరిశీలిస్తున్న ఎస్పీ బి.ఉమామహేశ్వర్

నేడు ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

ప్రజాశక్తి - ఇంకొల్లు

శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఈ నెల 24న మార్టూరు, ఇంకొల్లు, చిన్నగంజాం మండలాల్లో పర్యటించ నున్నారు. అభివృద్ధి పనులకు శంకు స్థాపన, ప్రారంభోత్స వంలో పాల్గొంటారు. తన క్యాంపు కార్యాలయంలో 103 మందికి సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన అనంతరం మార్టూరు కెఎస్ఆర్‌లో కార్తీక్ హాస్పిటల్ ప్రారంభిస్తారు. పావులూరు నుండి నాగండ్ల రోడ్డు పనులు పరిశీలిస్తారు. రూ.1.60 కోట్లతో నిర్మించిన చింతగుంపల రోడ్డు ప్రారంభిస్తారు. చిన్నగంజాం వెంకటేశ్వర కళ్యాణ మండపంలో యుటిఎఫ్ నాయకులు సిద్ధం పాపారావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొంటారు. గుంటూరులో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు వివాహ వేడుకకు హాజరు కానున్నారు.

పర్చూరు : శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఈ నెల 25న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి మండలంలో పర్యటించనున్నారు. స్థానిక తహశీ ల్దారు కార్యాలయం వద్ద ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల హాస్టల్ శంకుస్థాపన, బాపట్ల, చెరుకూరు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. చెరు కూరులో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొంటారు. ఉప్పరపా లెం, కొమ్మమూరు కాలవపై బల్లకట్టు ప్రారంభోత్సవం చేస్తారని క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

27న శనగరైతుల సదస్సు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఈనెల 27న శనగ రైతుల సమస్యలు, గిట్టుబాటు ధరలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు కె రామకోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. స్థానిక కో ఆపరేటివ్ బ్యాంకు వద్ద మాదాల అంజయ్య భవనంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సులో శనగ రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సదస్సు వివరాలు తెలిపే కరపత్రాలు గ్రామాల్లో రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

5 వరకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని అన్ని గ్రామాల్లో ఇల్లు నిర్మించుకోలేని పేదలకు పిఎం ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద గృహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పిందని హౌసింగ్ ఎఇ అనంతవరపు ఎర్రకోటయ్య తెలిపారు. నవంబరు 5 వరకు తమ దరఖాస్తులను అందజేయాలని అన్నారు. గతంలో 1688 దరఖాస్తులు వచ్చాయని, మరో వెయ్యి దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.

శింగరకొండలో కార్తీక శోభ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ క్షేత్రంలో కొలువైన ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక మాసం పూజ లు ప్రారంభించారు. ధ్వజస్తంభానికి ఆకాశదీపం వేలాడ దీసి చిన్నచిన్న రంధ్రాలు చేయబడిన ఓ గుండ్రని ఇత్తడి పాత్రలో నూనె పోసి ఈ దీపాన్ని వెలిగించి ఆకాశ దీపం శివకేశవుల తేజస్సు జగత్తుకు అందిస్తుంది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చుండూరు మురళి సుధాకరరావు, పాలక మండల సభ్యులు పాల్గొన్నారు.

మాల ధారణ

మండలంలోని శ్రీ సింగరకొండ క్షేత్రంలో కొలువైన ప్రసన్నాంజనేయ స్వామి మాల దీక్ష అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్తీక శుద్ధ విదియ గురువారం నుండి సింగరకొండ క్షేత్రంలో దర్శి, వైదన, అద్దంకి, కొప్పెరపాడు గ్రామాల నుంచి 95 మంది దాకా మాలధారణ చేశారు. ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ కూడా స్వామి మాల దీక్ష తీసుకున్నారు.

వైసిపి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పర్చూరు

కూటమి ప్రభుత్వం వైద్య కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా ఈ నెల 28న జరిగే వైసిపి 'ప్రజా ఉద్యమం' పోస్టర్ ఆవిష్కరణ స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో చేయనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ కటారి అప్పారావు తెలిపారు. వైసిపి కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కోరారు.

వాగుల ఉధృతితో నిలిచిన రాకపోకలు

దుద్దుకూరు వాగు ఉధృతికి నిలిచిన రాకపోకలు

వాగును పరిశీలిస్తున్న తహశీల్దారు రవిబాబు

ప్రజాశక్తి - ఇంకొల్లు

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలం లో వాగులు పొంగి పొర్లుతున్నాయి. దుద్దుకూరు ఒరవాగు పొంగి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో దుద్దుకూరు, ఇంకొల్లుకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇంకొల్లు నుంచి వంకాయలపాడు, నూతలపాడు గ్రామాలకు సంబంధించి వంకాయలపాడు కప్పవాగు ఉధృతంగా ప్రవహిస్తూండ టంతో తహశీల్దార్లు శ్రీనివాసరావు, పోలీసులు రాకపోకలు నిలిపివేశారు. రోడ్డుకు ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డంగా పెట్టారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా ఎస్ఐ జి సురేష్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ సిబ్బంది పహారా ఉన్నారు. ముందు జాగ్రత్త చర్యగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టి వాగు ప్రవాహం సాధారణ స్థాయికి చేరేవరకు వాహనాలు, పాదచారులు వాగు ప్రవాహాల్లోకి వెళ్లకుండా ఉండాలని కోరారు. కేశవరప్పాడు, గంగవరం, ఇంకొల్లు, నక్కలపాలెం, నాగండ్ల వాగులు ఒక మోస్తరుగా ప్రవహిస్తున్నాయి. ఆ ప్రాంతాల్లో వాగు ఉధృతి లేకపోవడంతో ఊపరి పీల్చుకున్నారు.

యద్దనపూడి : మండలంలోని పోలూరు, వింజనంపాడు, చిమటవారిపాలెం గ్రామాల మధ్య వాగులు గత రాత్రి కురిసిన వర్షాలకు పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు రాక పోకలు నిలిచిపాయాయి. తహశీల్దారు రవి కుమార్, ఎస్ఐ రత్న కుమారి ఆయా వాగుల వద్ద ప్రామాదాలు జరగకుండా సిబ్బందితో కాపలా ఏర్పాటు చేశారు. వాగులు పూర్తిగా తగ్గే వరకు ప్రజలు ఎవరు రావద్దని సూచించారు. గ్రామాలనుండి యద్దనపూడికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాలు వచ్చిన ప్రతిసారీ ఇదే పరిస్థితి ఉంటుందని పోలూరు ప్రజలు వాపోతు న్నారు. కార్యక్రమంలో విఆర్ఓ శేషుబాబు, కానిస్టేబుల్ కుమార్, విఆర్ఎలు గౌహర్, ఖాసీం పాల్గొన్నారు.

సంతమాగులూరు : అల్పపీడనంతో కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగుల ప్రవాహం తీరును తహశీ ల్దారు కె రవిబాబు రెవెన్యూ సిబ్బందితో కలిసి గురువారం పరిశీలించారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లోని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాగు పరిసర ప్రాంతాల్లోని వారు తమ పిల్లలు వాగు దగ్గరకు వెళ్లకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు, విఆర్ఓ జ్యోతి బాబు పాల్గొన్నారు.

కారంచేడు : ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో కొడవలివారిపాలెం, తిమిడితపాడు గ్రామాల మధ్య కప్పల వాగు మీదుగా, స్వర్ణ, పోతినివారిపాలెం గ్రామాల మధ్య కప్పల వాగుపై లో లెవెల్ చప్టాల మీదుగా వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆయా గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిపివేశారు. వాగులు ప్రవహిస్తున్న ప్రాంతంలో రెవెన్యూ, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు ఎవరు ప్రయాణించవద్దని హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ, తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఒ నేతాజీ పర్యటించారు. ఆయా గ్రామాల మధ్య వాగుకు ఇరువైపులా రహదారులకు కంచె ఏర్పాటు చేసి వాగు దాటకుండా వాహనాల నియంత్రణ పరిరక్షిస్తున్నారు. స్వర్ణ, రంగప్ప నాయుడు వారిపాలెం మీదుగా కేశవరపాడు, స్వర్ణ మీదుగా దగ్గుబాడు, ఇంకొల్లుకు రాకపోకలు ఆగిపోయాయి. స్వర్ణ మీదుగా తిమిడిదపాడు, పూసపాడుకు వెళ్లే ప్రజల రాకపోకలు ఆగిపోయాయి.

భట్టిప్రోలు : మండలంలోని వివిధ గ్రామాల్లో రహదారులు నీట మునిగాయి. భట్టిపోలు, ఐలవరం, వెల్లటూరు తదితర గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలబడి వెళ్లే మార్గం లేక రహదారులపై అడుగు నుండి రెండు అడుగులకు పైగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. 20 ఏళ్ల క్రితం వేసిన సిసి రోడ్డు పల్లపు ప్రాంతంగా మారటంతో కొద్ది పాటి వర్షం కురిసినా రోడ్డు ఛిద్రం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న తిమిడిదపాడు వాగు

భట్టిపోలులో రహదారిపై నిలిచిన వర్షపు నీరు

వర్షపు నీటిలో కాలనీ ప్రజల అవస్థలు

ప్రజాశక్తి - బాపట్ల

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణం లోని లోతట్టు ప్రాంతాల అంతర్గత రోడ్లపై మోకాలి లోతు వర్షపు నీరు నిలిచి ప్రజలు అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని ఉప్పరపాలెం రామా లయం వద్ద నుండి శారదాపురి కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లే దారిలో శారదాపురి కాలనీ వద్ద మోకాళ్ళ లోతు నీరు నిలిచింది. దీంతో ప్రజలు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. నీరు నిలిచిన ప్రాంతంలోనే మంచినీటి కుళాయి ఉండటంతో నీరు వదిలిన సమయంలో వర్షపు నీరు కలిసి త్రాగునీరు కలుషితమై పోతదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శారదపురి కాలనీ ఆనుకొని ప్రధాన మురుగు కాల్వ ప్రవహించ డంతో విష పాములు కాలనీలో ప్రవేశిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీ సమీపంలో శాంతినగర్‌లోని ఇళ్లలోకి వర్షపు నీరు ప్రవేశించింది. పట్టణంలోని గంగపుత్ర కాలనీ, బేతనీ కాలనీ సమీపంలోని జగనన్న కాలనీలో మోకాల్లోతు నీళ్లల్లో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిస్తే మురుగు నీటి పారుదల సౌకర్యం కల్పించ

బేతనీ కాలనీ, జగనన్న కాలనీలో పరిస్థితి

కుండా జగనన్న కాలనీలో కేటాయించిన స్థలంలోనే ప్రజలు ఇళ్ల నిర్మించుకున్నారు. ప్రస్తుతం అక్కడ నివాసాలు ఉండలేని పరిస్థితి నెలకొని ఉంది. మూల పాలెం, ప్యాడిసన్ పేట జగనన్న కాలనీల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. గతంలో కురిసిన వర్షాలకే నీరు నిలిచి ఇబ్బంది పడుతున్న ప్రజలకు ప్రస్తుతం కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు ప్రజల ఈతి బాధలు వర్ణనాతీ తంగా మారాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో విష పురు గులు, పాములు సంచరిస్తూ భయాందోళనకు గురిచే స్తున్నాయని కాలనీవాసులు భయాందోళన చెందుతు న్నారు. వర్షపు నీరు బయటకు పంపే పారుదల మార్గాన్ని కల్పించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

పట్టణంలో నూతన డస్ట్‌బిన్స్ ఏర్పాటు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణం పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు పేర్కొన్నారు. పట్టణంలోని విశ్వబ్రాహ్మణ స్మశాన వాటిక వద్ద, పోలీసు పెట్రోల్ బంకు సమీపంలో కంపోస్టర్ బిన్స్ ఏర్పాటు చేశారు. పరిశు భ్రంగా ఉంచుకోగలిగితే ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. ఈపాటికే రాష్ట్రం స్వచ్ఛభారత్ అవార్డు గెలుచుకున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుండి దగ్గరలోని కంపోస్టు బిన్స్‌లో, కార్మికులు వచ్చిన సమయంలో చెత్త, వ్యర్థాలను అందించాలని అన్నారు.

డస్ట్ బిన్స్ పరిశీలిస్తున్న చిన్ని శ్రీనివాసరావు

కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ బలరామిరెడ్డి పాల్గొన్నారు.

పునరావాస కేంద్రంలో యానాదుల కుటుంబాలు

యానాదులకు పునరావాసం ఏర్పాటు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు నుండి కడవకుదురు రోడ్డు వెంబడి చెట్ల కింద గుడిసెలు వేసుకొని గత కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న యానాదుల కుటుంబాలకు వర్షాల కారణంగా పునరావాసం ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు శ్రీనివాసరావు తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెట్ల కింద ఉన్న ఏడు యానాదుల కుటుంబాలను ఇంకొల్లు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. ఎంఇఓ శ్రీనివాసరావుతో మాట్లాడి రెండు గదులు కేటాయించినట్లు తెలిపారు. 30 మందికి భోజన వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెట్ల కింద గుడిసెల్లో అధిక వర్షాలు, ఈదురు గాలులకు ఇబ్బందులు పడుతుండటంతో పునరావాసం కల్పించినట్లు తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు జాగ్రత్తగా అక్కడే ఉంచుతామని అన్నారు. ఇంకొల్లు, నాగండ్ల విఆర్ఓలు వెంకటేశ్వర్లు, సురేష్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

డ్రైవర్‌కు అపరాధ రుసుం

ప్రజాశక్తి - అద్దంకి

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ ఎ సుబ్బరాజు అన్నారు. ఫోర్ వీల్ టాటా ఏసీ వాహనం నడుపుతున్న భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన వ్యక్తిని అద్దంకి కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి బి అఖిల రూ.6వేల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు పొంది ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు.

మాట్లాడుతున్న సిజిఆర్ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్

సమస్యల పరిష్కారానికే అదాలత్

ప్రజాశక్తి - చీరాల

విద్యుత్ వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు విద్యుత్తు అదాలత్, అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని సిజిఆర్ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. కొత్తపేటలోని రావి జయలక్ష్మి, సుబ్బారాయుడు కళ్యాణ మండపంలో సిజిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. అదాలత్‌లో 14 ఫిర్యాదులు స్వీకరించారు. వాటిలో బిల్లింగ్, లో ఓల్టేజ్, మిడిల్ పోల్స్‌కు సంబంధించిన 12 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించారు. సిజిఆర్ఎఫ్ పరిధిలోకి రాని రెండు సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ సందర్భంగా ఇమ్మానుయేల్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే విజయవాడ గుణదలలోని సిజిఆర్ఎఫ్ కార్యాలయం లేదా ఆన్‌లైన్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. డి కృష్ణ నాయక్, సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్ఇ గువ్వల ఆంజనేయులు, సునీత, చీరాల ఎఇ కె జాన్ థామస్ పాల్గొన్నారు.

పే సర్వీస్ కన్సల్టెన్సీ ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణ పరిసర గ్రామ ప్రజలకు అవసరమయ్యే విద్య, వ్యాపార సంస్థలు, స్థిరాస్తి, భవన నిర్మాణ, మార్కెటింగ్, ఫ్యాక్టరీలు, కర్మాగారాలు, హెూటల్లు, హాస్పిటల్స్, వస్త్ర దుకాణాలు, చిల్లర దుకాణాలు, మెడికల్ షాపులు వంటి గృహ అవసరాలకు ఇతర కార్యాలయాలతో పాటు అన్ని రకాల సంస్థలకు అవసరమైన సిబ్బంది, కార్మికులు, సమాచారాన్ని ప్రజలు, వ్యాపారస్తులకు అనుసంధానంగా వ్యవహరించి సత్వర సమాచారాన్ని అందిస్తుంది. వివరాలకు 95154 81181, 97014 84561 నంబర్లను సంప్రదించ వచ్చని పే సర్వీస్ కన్సల్టెన్సీ బాధ్యులు మంగమూరి సుబ్బారావు, మన్నం త్రిమూర్తులు తెలిపారు. అయిత సత్యనారాయణ, గాడిపర్తి రామాంజనేయులు, బేబీ సరోజినీ, జాస్తి శ్రీనివాసరావు, శివ పాల్గొన్నారు.

ఆధార్ బయోమెట్రిక్ క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

గ్రామీణ ప్రాంతంలో మోదేపల్లి, మణికేశ్వరం, ధర్మవరం గ్రామాల్లో ఆధార్ బయోమెట్రిక్ క్యాంపులు గురువారం ప్రారంభించారు. పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్, బెల్ అండ్ బెన్నెట్ స్కూలులో విద్యార్థులకు నమోదు చేశారు. ఈ అప్డేషన్ జరిగితేనే ఆధార్‌లో సవరణలకు అవకాశం ఉంటుందని అన్నారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు, తల్లి, దండ్రులు, మీ విద్యార్థులను ఆధార్ సెంటర్స్‌కు తీసుకెళ్లి ఈ అప్డేయేషన్ చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్యాంపులు 23 నుండి 30 వరకు జరుగుతాయని అన్నారు. ఏరోజు ఎక్కడ క్యాంపు జరిగేదీ హెచ్ఎంలకు తెలియజేస్తామని ఎంఇఒ కెవి శ్రీనివాసరావు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు తీరానికి చేరుకోవాలని తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు సూచించారు. కలెక్టర్, రేపల్లె ఆర్డీఓ ఆదేశాల మేరకు తీర స్టేషన్ నుండి విహెచ్ఎఫ్ సెట్ ద్వారా సముద్రంలోని మత్స్యకారులను అప్రమత్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేశారు. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారే అవకాశం ఉన్నందున వేటకు వెళ్ళిన మత్స్యకారులు వెంటనే తీరానికి చేరుకోవాలని సూచించారు. హార్బర్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులు పరిశీలించారు. తహశీల్దారు వెంట ఎఫ్‌డీఓ కిషోర్‌రెడ్డి, విఆర్ఒలు, విఎఫ్ఎలు, మెరైన్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

యద్దనపూడి : బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం, తుఫాన్‌తో మండలంలోని బుధవారం నుండి వర్షం ఎక్కువైంది. పంటలు సాగు చేయడానికి రైతులు సిద్ధం అవుతున్నారు. ఈ ఏడాది నల్ల బర్లీ సాగు లేకపోవడంతో రైతులు శనగ సాగు చేయడంపై మొగ్గు చూపుతున్నారు. వైట్ బర్లీని సరిగా కొనక పోవడంతో కౌలు రైతులు దగ్గర ఇంకా వైట్ బర్లీ పోగాకు మండెలు ఆరు బయట ఉన్నాయి. మండెల్లో ఉన్న పోగాకు వర్షాలుకు పోడైపోతుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సింగర్ చెరువు పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రామకూరులోని సింగర్ చెరువును కలెక్టర్ వి వినోద్ కుమార్ గురువారం పరిశీలించారు. చెరువులో నీటి మట్టాన్ని పరిశీలించి చెరువును నూరు శాతం నీటితో నింపాలని సూచించారు. ఇరిగేషన్ చెరువు కాబట్టి నీరు ఎప్పుడూ ఉండే విధంగా చూడాలని అన్నారు. అవుట్ లెట్ నుండి నీరు వెళ్లటాన్ని ఆయన గమనించి చెరువు నిండకుండానే నీరు బయటకు పంపడం ఏమిటని ఇరిగేషన్ అధికారిని ప్రశ్నించారు. చెరువు 75శాతం మాత్రమే నిండిందని మిగతా 25 శాతం నిండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువు చుట్టూ ముళ్ళ చెట్లు, పిచ్చి మొక్కలు పీకి చెరువు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. మండలంలోని ఇరిగేషన్ చెరువుల పరిస్థితి గురించి ఆరా తీశారు. ఇరిగేషన్ చెరువులు ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి, ఏదైనా సమస్య వస్తే వెంటనే దాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రామకూరులో ఎన్ని ఎకరాల్లో వరి పైరు సాగు అవుతుంది, ఈ క్రాప్ ఎంత చేశారు? పంటల పరిస్థితి ఎలా ఉంది మొదలైన అంశాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఒ పి బాలమ్మ, చీరాల ఆర్డీఒ చంద్రశేఖర్

చెరువు పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

నాయుడు, ఎంపిడిఒ కె స్వరూపరాణి, తహశీల్దారు శ్రీ చరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గోప్యంగా కలెక్టర్ పర్యటన సమాచారం

కలెక్టర్ వి వినోద్ కుమార్ మండల పర్యటనను అధికారులు గురువారం గోప్యంగా ఉంచారు. మండలంలోని రామకూరు వస్తున్న విషయం ఎవరికి తెలియకుండా చేశారు. ఆయన వస్తున్న విషయం కనీసం మీడియా కూడా తెలియకుండా గోప్యంగా ఉంచి, కలెక్టర్ వచ్చాడు, పోయాడు అంటూ సాయంత్రానికి మీడియాకు తెలిపారు. సమాచారం గోప్యంగా ఉంచటంలో ఆంతర్యం అర్థం కాక పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

వాగు ప్రవాహానికి ఆటంకంగా చిల్లచెట్లు

ప్రజాశక్తి - పర్చూరు

అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పర్చూరువాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. పర్చూరు వాగు బ్రిడ్జి పడమటి వైపు వాగంతా చిల్ల చెట్లతో నిండిపోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తుంది. దీనివల్ల ఆ వైపు పంట పొలాలు ముంపు గురి అయ్యే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటున్నారు. వాగులో పెరిగిన చిల్ల చెట్లు తొలగించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సంబంధిత అధికారుల స్పందన పూర్తిగా కరువైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షా కాలం సీజన్ రాకముందే చిల్ల చెట్లను తొలగింస్తే నీటి ప్రవాహానికి అడ్డుపడేవి కావని గ్రామస్తులు అంటున్నారు. పర్చూరు వాగు బ్రిడ్జ్ తూర్పు వైపు ఉప్పుటూరు, కారంచేడు మధ్య బాగుపర్చారు కాని, పడమర వైపు బాగుపర్చలేదని విమర్శిస్తున్నారు. యద్దనపూడి మండలం పోలూరు నుండి పర్చూరు వైపుకు

ఉధృతం ప్రవహిస్తున్న పర్చూరు వాగు

వాగు ప్రవహించే ప్రాంతాన్ని బాగుపర్చాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఎత్తిపోతల పథకాలకు సమృద్ధిగా నిరు అందుతుందని రైతులు అంటున్నారు. రైతులకు సాగు కోసం నీరు అందుతుందని, ఆరు తడుల కోసం నీటిని అందించవచ్చని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

వర్షం ధాటికి రోడ్లు జలమయం

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో కురిసిన భారీ వర్షానికి రోడ్లు, లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమైంది. పట్టణంలోని ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. చర్చి సెంటర్ పరిసరాల్లో మోకాళ్ల లోతు వరకూ వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంజిసి క్లాత్ మార్కెట్ రోడ్డు, ముక్కోణం పార్కు సెంటర్, సురేష్ మహల్ రోడ్డు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పార్కు, కొత్తపేట కాలేజీ రోడ్డు వంటి ప్రాంతాల రోడ్లన్ని జలమయం కావటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దండుబాట రోడ్డులోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీళ్లు ఇళ్లలోకి చేరడంతో స్థానికులు ఇళ్లకే పరిమితం అయ్యారు. తోటవారిపాలెంలో వేరు శనగ పంటలో వర్షపునీరు చేరింది. దీంతో పంట వేసిన రైతుకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. వర్షం తీవ్రత దృష్ట్యా విద్యా శాఖ అధికారులు పాఠశాలలకు ఒక రోజు

జాండ్రపేటలో ఇళ్లు పరిశీలిస్తున్న తహశీల్దారు గోపికృష్ణ

సెలవు ప్రకటించారు. ప్రజలు వర్షం కారణంగా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

జాండ్రపేటలో ఇళ్లు పరిశీలన

మండలంలోని జండ్రపేట లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరిన పరిస్థితులను తహశీల్దారు గోపికృష్ణ స్వయంగా వెళ్లి పరిశీలించారు. నీటిని బయటికి పంపించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఆ ప్రాంతం అంతా బ్లీచింగ్, ఫాగింగ్ చేయించాలని సూచించారు.

అబ్దుల్ కలాం జాతీయ అవార్డుకు ఎంపిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ అవార్డుకు విద్యావేత్తల సోదర, సోదరీల జంట ఎంపికయ్యారు. ప్రతిభావంతులైన విద్యావేత్తలు, ప్రిన్సిపాల్ అండ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (పెడగోగీ ఆఫ్ ఇంగ్లీష్) కెఎస్‌కె కాలేజ్ డాక్టర్ బిట్ర భాను శంకర్,

బిట్ర భాను శంకర్

బిట్ర జయంతి

ఆయన అక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ (పెడగోగీ ఆఫ్ ఇంగ్లీష్) బిట్ర జయంతి ప్రతిష్ఠాత్మకమైన కలాం నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డు ఎస్‌పిఎల్‌టిఒ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న గుంటూరులోని రెవిన్యూ కళ్యాణ మండపంలో ఇవ్వనున్నారు.

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి విజయజ్యోతి

ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గంలో 2.04లక్షల మంది ఓటర్లు ఉండగా అందులో 35ఏళ్ల పైబడిన వారు 1,72,23 మందిని గుర్తించారని బిఎల్‌ఒలు 47,947 మందిని మ్యాపింగ్ చేసినట్లు సిస్టం ద్వారా 52,193 మందిని గుర్తించారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ జ్యోతి తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఓటర్లు జాబితా ఓటర్లు మ్యాపింగ్, నూతన ఓటరు దరఖాస్తుల గురించి చర్చించారు. 35ఏళ్లు పైబడిన వారినీ గుర్తించి మ్యాపింగ్ చేస్తున్నారని తెలిపారు. ఓటుకి ఆదార్ అనుసంధానం 9శాతం పూర్తయిందని అన్నారు. 6, 7, 8 ఫారమ్స్ ప్రతిరోజు నమోదు అవుతున్నాయని, పెండింగులో ఉంచకుండా చేస్తున్నారని అన్నారు. 18ఏళ్లు నిండిన వారందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.

టిడిపి అధ్యక్షునిగా 'ధూళిపాళ్ల'

ప్రజాశక్తి - బల్లికురవ

టిడిపి సంస్థాగత ఎన్నికల్లో భాగంగా స్థానిక టిడిపి కార్యాలయంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో 10 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైందని తెలిపారు. టిడిపి మండల అధ్యక్షునిగా దూళిపాళ్ల హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా కత్తి అశోక్, ఉపాధ్యక్షులుగా నూనె యోహాను, కోశాధికారిగా సంపతి సౌరి తోపాటు గంప చిన్న అంజయ్య, షేక్ వలి, సింగంశెట్టి వెంకటేశ్వరరావు, పల్లపు కోటి స్వామి, పసుమర్తి మేరీ బాబు, తాటిపర్తి మూర్తిరెడ్డితో కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు తెలిపారు.

శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న సిఐ సుబ్బారావు

మహిళల భద్రత కోసమే శక్తి యాప్

ప్రజాశక్తి - చీరాల

మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన శక్తి యాప్ అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సీఐ ఎస్ సుబ్బారావు అన్నారు. ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరక డీఎస్పీ మోయిన్ సూచనలతో పట్టణంలోని గంజిపాలెం మదరసా ఇస్లామియా ఉర్దూ పాఠశాల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు ఎదుర్కొన్నా 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. శక్తి బృందం ఎస్ఐ హరిబాబు మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు కె సుబ్బారావు, సునీత, ధనలక్ష్మి, హెడ్‌మాస్టర్ సాల్మన్ పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - అద్దంకి

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని భవాని సెంటర్‌లో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్న ఒక మహిళను అదుపులోకి తీసుకొని ఆమె దగ్గర నిల్వ ఉన్న 1.81 లీటర్లు మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హర్షవర్ధనరెడ్డి తెలిపారు. ఆమెపై గతంలో మద్యం విక్రయాలు జరిపిన కేసులు ఉండటంతో అరెస్ట్ చేసి కోర్టులు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. అనధికారంగా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థినుల భద్రత పట్ల

జాగ్రత్తలు పాటించాలి: డిఇఓ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

తునిలో బాలిక (విద్యార్థిని) పట్ల ఒక వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించిన ఘటన నేపథ్యంలో రాష్ట్ర మంత్రిత్వ శాఖ ఆదేశాలకనుగుణంగా విద్యార్థినుల భద్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.కిరణ్‌కుమార్ గురువారం నాడు ఆదేశాలు జారీ చేశారు. తుని గురుకుల పాఠశాల విద్యార్థిని ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి , హోం మంత్రి తీవ్రంగా స్పందించారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని పాఠశాలల యాజమాన్యాలు, ఎంఈఓలు, హెడ్ మాస్టర్లు, కెజిబివి ప్రిన్సిపల్స్‌కు విద్యార్థుల భద్రతపై అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలకు సంబంధం లేని వ్యక్తులను పాఠశాల ప్రాంగణంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వస్తే తప్ప విద్యార్థినులు బయటకు అనుమతించరాదన్నారు. తల్లిదండ్రులు రాలేని పరిస్థితి ఉంటే, ఫోన్ ద్వారా వారి అనుమతిని తీసుకున్న తర్వాత మాత్రమే విద్యార్థులను బయటకు పంపాలని డిఇఓ పేర్కొన్నారు. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ప్రైవేట్ పాఠశాలల హాస్టల్ నిర్వాహకులకు, హాస్టల్ లేని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో అపరిచితులను ప్రవేశపెట్టకూడదని, విద్యార్థుల భద్రతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ సూచనలతోపాటు విద్యాశాఖ అధికారులు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో భద్రతా చర్యలను పున్ణసమీక్షించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండి పిల్లల భద్రతపై శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు

విదేశీ పర్యటన అవకాశం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం విదేశీపర్యటన అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాధికారి ఎ.కిరణ్‌కుమార్ గురువారం మీడియాకు తెలిపారు. రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం నాడు ప్రకాశం జిల్లా నుంచి ఎంపికయిన నలుగురు ఉపాధ్యాయులకు ఈ అరుదైన అవకాశం లభించిందన్నారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ హెడ్ మాస్టర్‌గా గుర్తింపు పొందిన దొనకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం సుధాకర్, మర్రిపూడి మండలం తంగెళ్ల జడ్ పి హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ జి భాస్కరరావు, పిసి పల్లి జడ్ పి హై స్కూల్ స్కూల్ అసిస్టెంట్ (సోషల్)ఈశ్వరమ్మ, వెలిగండ్ల జడ్ పి హై స్కూల్ స్కూల్ అసిస్టెంట్ వి సరోజనీదేవిలకు ఈ అవకాశం లభించిందన్నారు. నవంబర్ మూడో వారంలో జపాన్, సింగపూర్, వియత్నాం, ఫిన్లాండ్ దేశాల్లో పర్యటించి అక్కడ అమలు అవుతున్న ప్రభుత్వ రంగ విద్యావిధానం గురించి అధ్యయనం చేస్తారని తెలిపారు.

నగరాభివృద్ధిలో

'సోషల్ మీడియా' భాగస్వామ్యం అవసరం

కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లతో కమిషనర్ వెంకటేశ్వరరావు

నగరాభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్ల భాగస్వామ్యం కావాలని ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు కోరారు. గురువారం నాడు ఒంగోలు నగరానికి సంబందించిన యూట్యూబ్, ఇన్‌స్ట్రాగ్రామ్ ఇన్‌ఫ్లూయన్సర్లతో కమిషనర్ ఛాంబర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా నగరంలో నగరపాలక సంస్థ ద్వారా చేపట్టే అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరికీ చేరేలా చెయ్యాలన్నారు. నగరంలోని ప్రజలకు సింగల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలను రీల్స్ లేదా షార్ట్స్ రూపంలో ప్రజలకు చేరువయ్యేలా చూడాలని కోరారు. ఇంటి ద్వారా వచ్చే చెత్తను తడి, పొడి మరియు హానికర చెత్తను వేరుచేసి ఇవ్వటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఇలా నగర ప్రజల ఆరోగ్యం కోసం రీల్స్ లేదా షార్ట్స్ చేసి వారిని చైతన్య పరచే విధంగా చర్యలు చేపట్టి ఒంగోలు నగరాన్ని స్వచ్ఛ ఒంగోలుగా తీర్చిద్దటంలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ ఇస్సయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షురాలు షర్మిలని కలిసిన శ్రీపతి ప్రకాశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డిని పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం ఆంధ్ర రత్న భవన్‌లో పిసిసి అధ్యక్షురాలిని ఆయన కలిసి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట కొండపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీపతి సతీష్ ఉన్నారు.

షర్మిలను సత్కరిస్తున్న శ్రీపతి ప్రకాశం

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు

- వాగుల వద్ద గస్తీ పెంచండి
- పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా కృషి
- అధికారులకు మంత్రి స్వామి ఆదేశం

మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారీవర్షాలతో జిల్లాలో ఎలాంటి ప్రాణ, పశు, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటూ.. పరిస్థితిని నిరంతరం గమనిస్తూ ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఆయన కలెక్టర్ పి.రాజాబాబు, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి జిల్లాలోని పరిస్థితిపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. మండల స్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారులుగా ఉన్న వారితోనూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి మాట్లాడారు. అనంతరం మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలతో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. వర్షాలు తగ్గేంతవరకు ఇదే స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు చెప్పానన్నారు. వర్షాలతో ఎలాంటి పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా సిబ్బందిని పూర్తిస్థాయిలో నిమగ్నం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్లను ఆయన ఆదేశించారు. చెట్లు కూలి రవాణాకు అంతరాయం కలిగినా, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగినా తక్షణమే పునరుద్ధరించేలా సిద్ధంగా ఉండాలని అధికారులకు తెలిపారు. వాగులు పొంగుతుంటే ప్రజలెవ్వరూ అటువైపు వెళ్లకుండా రెవెన్యూ, పోలీసు సిబ్బందితో నిరంతరం గస్తీ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, క్లోరినేషన్ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించబోనని మంత్రి స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలోని వర్షపు నీటిని చెరువులలోకి మళ్ళించాలని, ఒక చెరువు నిండితే మరో చెరువులోకి నీటిని మళ్లించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని పంట నష్టంపై తనకు రెగ్యులర్‌గా నివేదికలు పంపించాలని తెలిపారు. పశువులను మేత కోసం తీసుకువెళ్లి, వాగుల్లో చిక్కుకునే అవకాశం ఉండటంతో కాపరులెవరూ బయటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. మత్స్యకారులు కూడా సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలని, వర్షం తగ్గుముఖం పట్టిందని ఎవరైనా వెళ్తే తక్షణమే వెలుపలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితినైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేలా జిల్లా యంత్రాంగం పూర్తిగా సన్నద్ధమై ఉందన్నారు. కలెక్టరేట్‌లో, డివిజన్లు, మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తనతో పాటు సంయుక్త కలెక్టర్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు అవసరమైన సూచనలు చేశామన్నారు. పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని, అవసరమైన మందులు, రేషన్ సరుకులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. సమావేశంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

లాడ్జీలలో పోలీసుల తనిఖీ

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో ఒంగోలు నగరంలో పోలీసులు స్పెషల్ పార్టీ సిబ్బందితో హోటల్స్, లాడ్జిలలో గురువారం తనిఖీలు నిర్వహించారు. ప్రతి గదినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జిలలో బస చేసిన వ్యక్తల వివారాలను పరిశీలించి, కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. చట్టవిరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని యాజమాన్యాలకు సూచించారు.

డైట్‌లో డిప్యూటేషన్‌పై నియామకాలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్), మైనంపాడు లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీకి డెప్యూటేషన్ పద్ధతిలో అర్హులైన స్కూల్ అసిస్టెంట్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఏ. కిరణ్ కుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. తెలుగు విభాగంలో తెలుగు లెక్చరర్ ఒకరు, సహపాఠ్య కార్యక్రమాల విభాగంలో ఫైన్ ఆర్ట్స్ లెక్చరర్లు ఇద్దరు, అలాగే ఇవిఎస్ విభాగంలో సోషల్ సైన్స్ (హిస్టరీ/ఎకనామిక్స్/పాలిటికల్ సైన్స్/పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) విభాగంలో ఒక పోస్టు భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పోస్టుల కోసం ప్రభుత్వ, జెడ్పీ లేదా మునిసిపల్ మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2025 అక్టోబర్ 31 నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి, వయస్సు 58 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. అదేవిధంగా, సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ 55 శాతం మార్కులతో, అలాగే ఎం.ఎడ్.లో 55 శాతం మార్కులు ఉండాలన్నారు.దరఖాస్తులు అక్టోబర్ 23 నుంచి 29 వరకు ఆన్లైన్ ద్వారా సమర్పించవలసి ఉంటుందని దరఖాస్తులను జిల్లా విద్యా శాఖాధికారి, ప్రకాశం వారి కార్యాలయానికి పంపాలని సూచించారు. అక్టోబర్ 30 నుంచి 31 వరకు ఆ దరఖాస్తుల పరిశీలన చేస్తారని ప్రకటించారు.

ఒంగోలులో 'కె.ర్యాంప్' బృందం సందడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న హీరో కిరణ్ అబ్బవరం

ఇటీవల విడుదలైన కె.ర్యాంప్ చిత్ర బృందం గురువారం ఒంగోలులో సందడి చేసింది. హాస్య మూవీస్, రుద్రాన్స్ సెల్యులాయిడ్‌పై హీరో కిరణ్ అబ్బవరం హీరోగా, రాజేష్ దిండా, ఎస్‌కెఎన్ నిర్మాతలుగా జైన్స్ నాని దర్శకత్వంలో ఇటీవల విడుదలైన కె.ర్యాంప్ చిత్రం విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. దీంతో చిత్రయూనిట్ విజయోత్సవ యాత్ర చేపట్టారు. ఒంగోలులో చిత్రం ప్రదర్శితమవుతున్న గోరంట్ల మల్టీప్లెక్స్‌ను హీరో కిరణ్ అబ్బవరం, చిత్ర యూనిట్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌కు గోరంట్ల మల్టీప్లెక్స్ యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికారు. హీరో కిరణ్ అబ్బవరం ప్రేక్షకుల వద్దకు వెళ్లి పలకరించారు. సినిమా ఎలా ఉందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ తనపై ఒంగోలు ప్రేక్షకులు చూపిస్తున్న అభిమానాన్ని మరువలేనన్నారు. వచ్చే ఏడాది ఒంగోలులోని తన తరువాత సినిమా షూటింగ్ ఉంటుందన్నారు. ఒంగోలుకు చెందిన టిడిపి నాయకులు అప్పాజీ తన చిరకాల స్నేహితుడని పేర్కొన్నారు. చిత్ర దర్శకులు జైన్స్ నాని మాట్లాడుతూ సినిమాను ఇంతగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హీరో ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు ఏర్పాటు చేసిన కేకును హీరో కిరణ్ అబ్బవరం కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కె.ర్యాంప్ చిత్ర యూనిట్ తో పాటు హీరో కిరణ్ అబ్బవరం స్నేహితుడు, టిడిపి నేత అప్పాజీ, గోరంట్ల మల్టీప్లెక్స్ అధినేత గోరంట్ల బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్ల సాయంతో

వరద ప్రభావిత ప్రాంతాల గుర్తింపు

భారీవర్షాలపై పోలీసులు అప్రమత్తం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

వాగుల వైపు వెళ్లకుండా పోలీసు బందోబస్తు

జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. డ్రోన్ కెమెరాల సాయంతో జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 18 ప్రదేశాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించారు. ఒంగోలు తాలూకా-2, సంత నూతలపాడు -1, మద్దిపాడు - 1, ఎన్.జి. పాడు-1, టంగుటూరు- 1, ముండ్లమూరు - 1, పామూరు - 2, మార్కాపురం టౌన్ - 1, కంభం - 1, గిద్దలూరు అర్బన్ - 2, రాచర్ల - 1, పెద్దారవీడు - 2, దోర్నాల - 1 పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఈ ప్రాంతాలున్నాయి. నీటి మట్టం ప్రమాద స్థాయిని మించి రోడ్లపై ప్రవహిస్తున్న చోట్ల, ప్రజలు రాకపోకలు లేకుండా ముళ్ల కంచెలు ఏర్పాటు చేశారు. ఈ 18 ప్రదేశాల్లో 24 గంటలపాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.